జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, ఏప్రిల్ 30, 2024 పేజీలు : 9



# బిఆర్ఎస్, బీజేపీలకు ఓటు అడిగే హక్కు లేదు

- 2004-14 వైఎస్ఆర్ హయంలో ప్రతి ఒక్క హామీ అమలు చేశాం
- ఉచిత విద్యుత్,ఉపాధి హామీ, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలు అమలు చేశాం
- రాష్ట్ర ఏర్పడిన తరువాత వ్యక్తిగత అభివృద్ధికి వినియోగించుకున్న బిఆర్ఎస్
- 2009 నుండి ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు
- బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 29, (ప్రజాజ్యోతి)

సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్ మండలంలో కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గారి సమక్షంలో కాంగ్రెస్ లో పలు పార్టీల నేతలు చేరికయ్యారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 200414 వైఎస్ఆర్ హయంలో ప్రతి ఒక్క హామీ అమలు చేశామని ఉచిత విద్యుత్ ,ఉపాధి హామీ, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలు అమలు చేశాం అన్నారు. రాష్ట్ర ఏర్పడిన తరువాత వ్యక్తిగత అభివృద్ధికి బిఆర్ఎస్ వినియోగించుకుందన్నారు. 2009 నుండి ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, 15 సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉండి కనీస అవసరాలు ఎందుకు తీర్చలేదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హమి మేరకు 48 గంటల్లోనే అమలు చేశామని అన్నారు.నా తెలంగాణ అక్కా ,

మిగతా 2లో..

# రిజర్వేషన్ల రద్దుపై ప్రమాణానికి సిద్ధమా?

- మీకు దమ్ముంటే...దేవుడి ఎదుట ప్రమాణం చేద్దాం రండి
- డేట్, టైం,వేదిక మీరే డిసైడ్ చేయండి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు బండి సంజయ్ సవాల్
- ప్రజలను గాలికొదిలేయడం వేల కోట్లు దోచుకోవడం
- ఆ సొమ్మును విదేశాల్లో దాచుకో వడమే మంచి తిరుగుళ్ళా ?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన బండి సంజయ్

2లో..



# పెద్దపల్లి పార్లమెంట్ బరిలో 42 మంది అభ్యర్థులు



- పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- 7 మంది అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ
- సి- విజల్ యాప్ ద్వారా ఎంసిసి ఉల్లంఘ నలపై ఫిర్యాదులు నమోదు చేయాలి
- పారదర్శకంగా నిబంధనల ప్రకారం స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు
- పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీల కులతో కలిసి అభ్యర్థులతో సమావేశం నిర్వహించిన పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -29: 2024 లోక్ సభ ఎన్నికలలో 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానంలో 7 మంది అభ్యర్థుల నామినేషన్ విత్ డ్రా చేసుకున్న అనంతరం పార్లమెంట్ బరిలో మొత్తం 42 మంది అభ్యర్థులు ఉన్నట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం పెద్దపల్లి పార్లమెంట్

మిగతా 2లో..



# నిర్దేశిత గడువులోగా హోం ఓటింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ
- ప్రతి ఓటరుకు తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ పంపిణీ చేయాలి
- హోం ఓటింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ -29: ఎన్నికల కమీషన్ నిర్దేశించిన గడువులోగా హోం ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ఎన్టిపిసి లోని మిలినియం హల్ లో రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో హోం ఓటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, 85 సంవత్సరాలు పై బడిన సీనియర్ సిటిజన్లకు, దివ్యాంగులు ఇంటి వద్ద ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల కమీషన్ కల్పించిందని, దీనిని అనుసరించి రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో అర్హుల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆమోదించి వారు ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. హోం ఓటింగ్ ప్రక్రియ గురించి సంబంధిత బృందాలకు అవసరమైన శిక్షణ అందించామని, హోం

మిగతా 2లో..

## నిర్దేశిత గడువులోగా హోం ఓటింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలి



మొదటిపేజీ తరువాయి..

ఓటింగ్ రూట్ మ్యాప్, షెడ్యూల్ రూపొందించడం జరిగిందని, బూత్ స్థాయి అధికారుల ద్వారా హోం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం సంబంధిత దరఖాస్తుదారులకు తెలియజేశామని అన్నారు. బ్యాలెట్ పత్రాలను మే 2 నాటికి సంబంధిత హోం ఓటింగ్ బృందాలకు అందజేయడం జరుగుతుందని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8 న రెండవ విడత హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, పక్కా ప్రణాళిక ప్రకారం హోం ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ రామగుండం మండలం మేడిపల్లి గ్రామం సందర్శించి ఓటర్ సమాచార స్లిప్ ల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. ప్రతి ఓటర్ కు తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట పాలకుర్తి తహసిల్దార్ జ్యోతి, డిప్యూటీ తహసిల్దారులు విజయ్, తిరుపతి, స్వప్న, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల రద్దుపై ప్రమాణానికి సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి..

ప్రజా జ్యోతి,కరీంనగర్ బ్యూరో: కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొట్టిపారేశారు.ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్,బీఆర్ఎస్ కుమ్మక్కై ఒకే స్వరాన్ని విన్పిస్తూ ప్రజల్లో భయందోళనలను సృష్టిస్తున్నాయని మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయా నేతలకు సవాల్ విసిరారు ''డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం యథాతథంగా కొనసాగిస్తుంది. ఈ మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఇదే విషయంపై బీజేపీ పక్షాన నేను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నా. మా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కూడా ఒప్పించి తీసుకొస్తా.. డేట్, టైం, వేదిక మీరే ఫిక్స్ చేయండి. అదే సమయంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైన, సుప్రీం తీర్పుకు వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రమాణం చేసే దమ్ము మీకుందా?''అని సీఎంకు, కేటీఆర్ లకు సవాల్ విసిరారు. రిజర్వేషన్ల రద్దు పేరుతో కాంగ్రెస్,బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై ప్రజల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు.బండి సంజయ్ అవినీతిపరుడంటూ కేటీఆర్, పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. ''నేను అవినీతికి పాల్పడితే ఇన్నాళ్లు అధికారంలో ఉన్నది మీరే కదా... నాపై ఎందుకు చర్యలు తీసుకోలే? ఎందుకు ఆధారాలు చూపలేదని 10 ఏళ్లు అధికారంలో ఉండి ఏం పీకినవ్ మీ ఆస్తిపాస్తులపై,నా ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా? నేను రడీ... అట్లాడే అవినీతి,ఆస్తులపై దేవుడి ముందు ప్రమాణం చేసేందుకు సిద్ధమా?..''అంటూ సవాల్ విసిరారు. సోమవారం ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో వివిధ టీవీ ఛానళ్ల ప్రతినిధులు బండి సంజయ్ ను కలిసి రిజర్వేషన్ల రద్దు,హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ప్రస్తావించగా కేసీఆర్ కేటీఆర్ ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ భూస్థాపితం కావడానికి ప్రధాన కారణం కేటీఆర్ అని జనం ఛీ కొట్టినా ఆయనకు అహంకారం తగ్గలేదని కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నడాని అమెరికాలో చిప్పలు కడిగిన బతుకు నీది.మీ అయ్య లేకపోతే... నిన్ను కుక్కలు కూడా దేకవని బండి సంజయ్ అన్నారు. అమెరికాలో రబ్బరు చెప్పులు,ముడతల చొక్కతో తిరిగే నువ్వు మీ అయ్య టీఆర్ఎస్ పెడితే వచ్చి సిరిసిల్ల టిక్కెట్ పై పోటీ చేసి కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టిన నీచుడివని అన్నారు.అధికారంలో ఉంటూ కేటీఆర్ చేసే అవినీతి, అక్రమాల చిట్టాతోపాటు ఆయన భాగోతమంతా బయటకు తీస్తున్నా అని త్వరలోనే ప్రజల ముందు పెడతానని అన్నారు.నేను మా అయ్య పేరు చెప్పుకుని రాలే 1994లోనే అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా గెలిచిన,ఆ తరువాత కూడా మళ్లీ డైరెక్టర్ గా గెలిచిన,2005 నుండి రెండు సార్లు కార్పొరేటర్ గా పోటీ చేసి గెలిచినా అని. 2014, 18లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన. 2019లో ఎంపీగా పోటీ చేసి 89 వేలకుపైగా మెజారిటీతో గెలిచినా అన్నారు.బండి సంజయ్ 5 ఏళ్లు గాలి తిరుగుళ్లు, గాలి మాటలు చెప్పుడు తప్ప ఏం తెలుసని అంటావా? మీ లెక్క గాలి మాటలు చెప్పి వేల కోట్లు దోచుకోవడం నాకు తెల్వదు. మీ చెల్లి లెక్క గాలి మాటలు చెప్పి పంజాబ్, ఢిల్లీలో లిక్కర్ దందాలు చేయడం తెల్వదని అన్నారు. అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోయి అల్లాడుతుంటే అధికారంలో ఉండి కేసీఆర్ నయాపైసా ఇయ్యకపోతే వాళ్ల దగ్గరకు పోయి అండగ నిలిచిన రుణమాఫీ ఇయ్యకుంటే, వడ్లు కొనకపోతే రైతుల పక్షాన పోరాడిన... నిరుద్యోగులకు ఉద్యోగాలియ్యకుండా రోడ్డునపడేస్తే వాళ్ల పక్షాన కొట్లాడి జైలుకు పోయిన 317 జీవో సవరించాలని ఉద్యోగులు రోడ్డున పడితే వాళ్ల పక్షాన ధర్నాలు చేసి జైలుకు పోయి నానని ప్రజా సమస్యలపై ఐదేళ్లపాటు లాఠీదెబ్బలు తిన్న వందల కేసులు పెట్టినా వెరవకుండా పోరాడిన అన్నారు. మీ దృష్టిలో ఇవన్నీ గాలి తిరుగుళ్లా? ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రశ్నించిన వాళ్లను రాచిరంపాన పెట్టి మీరు విదేశాలకు వెళ్లి వేల కోట్లు దాచి పెట్టుకోవడమే మీ దృష్టిలో మంచి తిరుగుళ్లా?.. సిగ్గుండాలే జనం గద్దె దించి మీ కుటుంబాన్ని ఛీ కొట్టినా ఇంకా బుద్దిరాలేదా అని అన్నారు.జూన్ 4 తరువాత జనం బీఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కబోతున్నరని అప్పుడైనా బుద్ధి రావాలని కోరుకుంటున్నా అన్నారు.



## బిఆర్ఎస్, బీజేపీలకు ఓటు అడిగే హక్కు లేదు

మొదటిపేజీ తరువాయి..

చెళ్ళలకు , మహిళలకు ఆర్టీసిలో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం అన్నారు. 1200 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ నీ..500 కి గ్యాస్ అందిస్తున్నాం అని, గృహ జ్యోతి కింద జీరో బిల్లు ఇచ్చి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం అన్నారు. గతంలో 600 పైగా బిల్లు వచ్చేది ఇప్పుడు ఉచితంగా ప్రతి ఇంట్లో వినియోగించుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్ల నుండి రేషన్ కార్డులు ఇవ్వలేదు.. మేము రేషన్ కార్డులు ఇస్తాం అన్నారు. మహాలక్ష్మి ద్వారా మహిళలకు 2500 ఆర్థిక సహాయం చేస్తామని, మహిళలకు 4000 పెన్షన్ ఇస్తామని, ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం అన్నారు. బిఆర్ఎస్ ,బీజేపీ వాళ్లు వస్తే మీ హామీలు ఏమయ్యాయి అని నిలదీయండని అన్నారు. బీజేపీ 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారని, 15 లక్షల ప్రతి ఒకరి ఖాతాలో వేస్తామన్నారని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారని ఒక్కటైనా చేశారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ,రాజీవ్ గాంధీ లు దేశం కోసం ప్రాణాలు అర్పించారని, వారి నాయకత్వంలో సోనియా గాంధీ మల్లికార్జున ఖర్గే ఉన్నారన్నారు. మాకు తోడుగా ఎంపినీ గెలిపించండని, మరింత అభివృద్ధి సాధించవచ్చన్నారు. నేను హుస్నాబాద్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యే గా గెలిచాం అని, వెలిచాల రాజేందర్ రావుని ఎంపిగా గెలిపించండన్నారు. బీజేపీ ఆఫీస్ నుండి ఫోన్లు వస్తే బండి సంజయ్ కి ఓటు ఎందుకు వేయాలని ప్రజలు నిలదీస్తున్నారన్నారు. గుళ్ళో ఉండాల్సిన దేవుడిని.. గుండెల్లో ఉండాల్సిన భక్తుని.. తపాలల్లో...దేవుడి ఫోటో పెట్టుకొని వస్తున్నారన్నారు. దేవుడి ఫోటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాజేందర్ రావుని గెలిపించండని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో గెలవాల్సిన అవసరం ఎంతో ఉందని, 30 సంవత్సరాల తరువాత బీజేపీ కి మెజారిటీ ఇచ్చిందని, మరి హిందువులకు ఏం చేశారన్నారు. ఇప్పుడు 400 సీట్లు అడుగుతున్నారని, రిజర్వేషన్లు తొలగించి అదానీ అంబానీల పాలన తేవడానికి, దేశానికి నరేంద్ర మోడీ ఏం చేశారో చెప్పాలన్నారు. ముస్తాబాద్ బిఆర్ఎస్ నాయకులను అడుగుతున్న దెబ్బలు తిన్నది మిరు జైళ్ళోకి వెళ్ళింది మీరని, కానీ 10 మంది మాత్రమే కోటీశ్వరులు అయ్యారన్నారు. బిఆర్ఎస్ ,బీజేపీ లకు ఓటు అడిగే హక్కు లేదని, గ్రామాల్లో వారిని నిలదీయండని అన్నారు. ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. ఎవరి బూత్ లలో వారు మెజారిటీ తెచ్చుకోవాలన్నారు. మే 13 వరకు ప్రజల్లో ఉండి కష్టపడాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ముస్తాబాధ్ నుండి అత్యధిక మెజారిటీ అందించాలని పిలుపునిచ్చారు.

## పెద్దపల్లి పార్లమెంట్ బరిలో
# 42 మంది అభ్యర్థులు

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వారి సమక్షంలో గుర్తులను కేటాయించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 63 మంది అభ్యర్థులు 109 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని , ఏప్రిల్ 26న నిర్వహించిన స్క్రూటినీ లో వివరాలు అసంపూర్తిగా ఉండి, ఈసి నిబంధనలు పాటించని కారణంగా 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో నామినేషన్ పత్రాలు ఆమోదించిన 49 మంది అభ్యర్థులలో ఏప్రిల్ 29న సోమవారం ఉప సంహరణ గడువు ముగిసే వరకు మొత్తం 7 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులైన గవ్వల శ్రీకాంత్, జాడి బాల్ రెడ్డి, మోటం రవీందర్, జుమ్మిడి గోపాల్, జాడి ప్రేమ్ సాగర్, దుర్గం సమ్మయ్య, దాగం సుధారాణి అభ్యర్థులు తమ నామినేషన్ లను విత్ డ్రా చేసుకున్నారని, నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత మొత్తం పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే



స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేశామని తెలిపారు. తెలుగు అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్ లో క్రమ సంఖ్య ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరికీ గుర్తింపు కార్డులు అందిస్తామని, పోటీ చేసే అభ్యర్థులు వారి పోలింగ్ ఏజెంట్లను వివరాలు సమర్పిస్తే వారికి సైతం గుర్తింపు కార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ, ప్రతి ఎన్నికలకు నిబంధనలు మారుతూ ఉంటాయని, ఎన్నికల సందర్భంగా మనమంతా తప్పనిసరిగా ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనలు తెలుసుకొని పాటించాలని అన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం నిర్వహించే ప్రతి సమావేశం ర్యాలీ, సభలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రచారం కోసం వినియోగించుకునే ప్రతి ఖర్చు వివరాలు అభ్యర్థులకు కేటాయించిన పుస్తకాలలో నమోదు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఫీడ్ బ్యాక్ అందించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు సలహాలు, సూచనలు ఉన్నప్పటికీ తనకు తెలియజేయాలని ప్రతిరోజు ఎన్టిపిసి గెస్ట్ హౌస్ లోని ఎంప్లాయిస్ ట్రైనింగ్ సెంటర్ హాల్ నెంబర్ 2 నందు ఉదయం 10 గంటల నుంచి 10-30 వరకు అందుబాటులో ఉంటానని అన్నారు. అభ్యర్థులంతా తప్పనిసరిగా సి విజల్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, సి విజల్ యాప్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చని , వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బరిలో ఉన్న అభ్యర్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర గీతా కార్మిక సంఘ కన్వీనర్ గా చర్లపల్లి ఆనంద్ గౌడ్ నియామకం

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి) : ప్రదేశ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర గీత కార్మిక సంఘ కన్వీనర్ గా న్యాయవాది చర్లపల్లి ఆనంద్ గౌడ్ ను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ నియమించడం జరిగింది. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడ నరసింగరావు చేతులమీదుగా ఇట్టి నియామక పత్రాన్ని చర్లపల్లి ఆనంద్ గౌడ్ అందుకున్నారు. ఈ సందర్భంగా చర్లపల్లి ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి గద్దె నరహరి, సేవాదళ్ కార్యకర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు, కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బావు శంకర్ గౌడ్ లతో పాటు పలువురు గీతా కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త గ్రామ మాజీ సర్పంచ్ ముగ్గు వీరయ్య మూడు రోజులక్రితంఅనారోగ్యంతో మరణించడంతో ఆయన సంస్కరణ సభకు సోమవారం రోజున మహారాష్ట్ర మాజీ గవర్నర్ చిన్నమనేని విద్యాసాగర్ రావు హాజరై ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. అనంతరం విద్యాసాగర్ రావు మాట్లాడుతూ వీరయ్య ఆయన సర్పంచిగా ఉన్నప్పుడు ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. ఆయన మంచి బీజేపీ కార్యకర్త అని అన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, శ్రీనివాస్, మొరం పెల్లి శ్రీనివాస్ , కృష్ణమాచారి రాజారెడ్డి గంగారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### మొక్కులు చెల్లించుకున్న భక్తులు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇ బ్రహీంప ట్నం మండలం లోని వర్షకొండ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘ న ంగాజ రుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలో భాగంగా సోమవారం రెండవ రోజు సుప్రభాతం, గత స్థాపిత దేవతార్చన, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ట హోమం ఘనంగానిర్వహించారు.సాయంత్రం గ్రామంలోని పెద్ద చెరువులో శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి, భూదేవి లతో కలిసి చెరువులో విహరించారు. అనంతరం ఆలయంలో బలిహరణం కార్యక్రమం నిర్వహించి తీర్ధ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంపతులు దొంతుల శ్యామల తుకారం, ఆలయ అర్చకులు దివాకర చార్యులుఅన్వేష్చార్యుల, యజ్ఞ చార్యులు చక్రపాణి మాధవాచార్యులు, అర్చకులు ప్రవీణ్ శర్మ, మోహన్ శర్మ, అన్వేష్ చార్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గంగ పుత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మోడీ ప్రభుత్వ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు

**జరగబోయే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వానికి అండగా నిలిచేలా కృషి**
**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**



జమ్మికుంట, ఏప్రిల్29( ప్రజా జ్యోతి ): కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ లక్ష్యంగా కొనసాగుతుందని, పదేళ్ల బిజెపి ప్రభుత్వ పాలనలో అనేక ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు , సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయని, సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులను బిజెపి శ్రేణులు నేరుగా కలిసి , మోడీ ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో మద్దతుగా అండగా నిలిచేలా తగిన కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రోజున ఇల్లందకుంట మండలంలో లాభార్ది సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.. . ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని లబ్ధి పొందిన పలువురుని కలుసుకొని మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా 2014 నుండి బిజెపి మోదీ ప్రభుత్వం భారతదేశము అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ప్రధానంగా పేదలు, యువత, రైతులు, మహిళలు అభివృద్ధి చెందే విధంగా బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ , వికసిత్ భారత్ లక్ష్యంగా విశ్వ గురువుగా దేశాన్ని మార్చడానికి మోడీ ప్రభుత్వం అడుగులు వేసిందన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 80 కోట్ల భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నాలుగు కోట్లకు పైగా పేదలకు పక్కా ఇల్లు, జల్జీవన్ మిషన్ కింద 14 కోట్ల పైగా ఇల్లులకు నల్ల నీరు, 100% ఇల్లులకు విద్యుత్ సరఫరా , ప్రధాన మంత్రి స్వనిది యువజన స్వనిది యోజన కింద 53 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణ వితరణ , 50 కోట్ల కంటే ఎక్కువ జన్ ధన్ ఖాతాలను తెరవడంతో బ్యాంకింగ్ వ్యవస్థకు పేదలను అనుసంధానం చేయడం, ప్రధానమంత్రి కిసాన్ సామాన్ నిధి ద్వారా 11.8 కోట్లకు పైగా రైతులకు 2.8 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయం, 10 కోట్లకు పైగా ఉచిత ఎల్పిజి కనెక్షన్లు, 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ కింద 55 కోట్ల లబ్ధిదారులకు రూపాయలు ఐదు లక్షల ఆరోగ్య రక్షణ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు బిజెపి అంత్యోదయ మూల సూత్రంతో నే అమల్లోకి వచ్చాయన్నారు. మోడీ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రజలందరికీ గ్యారంటీ పథకాలుగా మారాయన్నారు. అందుకోసమే మోదీ గ్యారంటీ తో ప్రజల వద్దకు వెళ్లడం జరుగుతుందని, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి బిజెపి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులంతా అండగా , మద్దతుగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, ఉప్పుల శ్రీనివాస్, అంతం ఎల్లారెడ్డి, షఫీ, గుత్తికొండ రాంబాబు, జంగం సమ్మయ్య, మహేందర్, మద్దూరి మల్లేష్, రాజ్ కుమార్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ తెలంగాణ జన సమితి

**టి జె ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు**
**ప్రొపెసర్.కోదండరాం**

జమ్మికుంట, ఏప్రిల్28( ప్రజా జ్యోతి): తెలంగాణ జన సమితి పార్టీ 6వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి.జె.ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కోదండరాం మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి డబ్బులే కేంద్రంగా జరుగుతున్న నేటి రాజకీయాల్లో తెలంగాణ జన సమితి మాత్రం ప్రజలతో మమేకమై, ప్రజల సమస్యలను నిరంతరం రాజకీయ ఎజెండా మీద నిలపగలిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మీద అవిశ్రాంత పోరాటం చేసి భూనిర్వాసితుల పక్షాన పోరాడి వారికి ధైర్యంగా జన సమితి నిల బ డింద న్నారు. ప్రజ లు ఎదుర్కొన్న అనేక సమస్యల మీద స్పందించి, వాటిని రాజకీయ ఎజెండా మీద నిలపడంలో జన సమితి ప్రధాన పాత్ర వహించిందని వివరించారు.ప్రత్యేకంగా నిరుద్యోగ సమస్య మీద లోతుగా అధ్యయనం చేసి అనేక సదస్సులు నిర్వహించి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన అంశంగా ఎజెండా మీద నిలిపిందని,తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడగల ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి అని, రాబోయే రోజుల్లో పైసల రాజకీయాలను అధిగమించాలని,



పార్టీని మరింత బలోపేతం చేయాలని, టి.జె.ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి.జె.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, రాష్ట్ర నాయకులు రతన్ రావ్, యువజన సమితి రాష్ట్ర నాయకులు మోరె గణేష్, యవజన సమితి జిల్లా అధ్యక్షులు కర్రె సతీష్ యాదవ్, నెలవేని రమేష్, జకీర్, సయీద్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు బిగ్ షాక్

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు**
**ప్రేమ్చందర్ రావు రాజీనామా**
**మాజీ ఎమ్మెల్యే దాసరి తీరుపై**
**సంచలన ఆరోపణలు.**

సుల్తానాబాద్, 29 (ప్రజా జ్యోతి): బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గత పది సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందించిన సీనియర్ నేత పురం ప్రేమ్ చందర్ రావు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీరు నచ్చకనే పార్టీ వీడుతున్నట్లు సంచలన ఆరోపణలు చేశారు. పార్టీలో కార్యకర్తలను పట్టించుకోని దాసరి మనోహర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి కూడా అన్ని తానై వ్యవహరిస్తున్న తీరు నాయకులను కార్యకర్తలను ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. ఏ నాయకుడైనా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేస్తారు. కానీ దాసరి మనోహర్ రెడ్డి మాత్రం సొంత కార్యకర్తలను సైతం పట్టించుకోక కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీశారని ప్రేమ్ చందర్రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నాయకుడిని నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదని ఆరోపించారు. నటనకు ఎక్కువ ప్రాధాన్యత



నిచ్చే దాసరి మనోహర్ రెడ్డి లాంటి నాయకులతో పార్టీ ప్రతిష్ట దిగజారడమే కాకుండా కార్యకర్తలు దిక్కులేని వారయ్యారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కార్యకర్తలను నాయకులను గుర్తించే నాయకునికి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాగా పురం ప్రేమ్ చందర్ రావు మంత్రి శ్రీధర్ బాబు తో మంచి సంబంధాలు కలిగి ఉన్నారన్న పేరు ఉండడంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతారు అన్న ఊహాగానాలు వినపడుతున్నాయి.

# బిజెపి జిల్లా అధికార ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

శంకరపట్నం, ప్రజజ్యోతి:మండల పరిధిలో కొత్తగట్టు మొలంగూర్ పలు గ్రామాలలో బిజెపి కార్యకర్తలు 84 85 86 88 బూత్ అధ్యక్షులు కోరేం ఆదిరెడ్డి పైడి పల్లి సదానందం నల్ల జపాల్ రెడ్డి రామగిరి సంపత్ ఆద్వర్యంలో ముఖ్య అతిథిగా బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతు భారత ప్రధానిగా నరేంద్ర మోడీ నీ కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా బండి సంజయ్ గెలిపించుటకు భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాలని కొత్త గట్టు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ ఎంపిగా బండి సంజయ్ చేసిన అభివృద్ధి మరియు



స్వచ్ఛంద కార్యక్రమాలపై వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శక్తీ కేంద్ర ఇంఛార్జి సుధా గోని శ్రీనివాస్ గౌడ్ జిల్లా కిసాన్ మో ర్చ కార్య వర్గ సభ్యులు ఉమెంట్లల ఇంద్రా సేన రెడ్డీ సాగి రామ్ బద్రరావు ఎల్కాపల్లి BJYM మండల. ఉపాధ్యక్షులు నూనె కొండల్ రెడ్డీ



ఓబీసీ మో ర్చా మండల ఉపాధ్యక్షులు మడ్డి సంతోష్ నల్ల భాస్కర్ రెడ్డి మాజీ వార్డ్ సభ్యులు గోళ్లపల్లి శ్రీనివాస చారి నల్ల రజిరెడ్డి బోడ అనీల్ మోరె సమ్మయ్య అంబల సరేశ్ ఎల్కపల్లి బిక్షపతి మల్కనూరు సాయి మునిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

కథలాపూర్, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం మండలంలోని కలికోట, అంబారిపేట, తూర్తి, ఇప్పపెల్లి, పోతారం గ్రామాల్లో వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ఓట్లను అభ్యార్టిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పథకాలను ప్రజలకు వివరించారు. రాబోవు రోజుల్లో చేపట్టే పథకాలను తెలియజేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు తోట్ల అంజయ్య, మండలాధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, సీనియర్ నాయకులు ఉమ్మడి కరీంనగర్ డీసీసీ మెంబర్ చెదలు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కల్లెడ గంగాధర్, సీనియర్ నాయకులు కట్ట శంకర్, హరిప్రసాద్, శ్రీహరి, జవ్వాజి రవి, కృష్ణ చారీ, అల్లూరి దేవారెడ్డి, లింగం గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, యూత్ నాయకులు సంతోష్, రాజేష్ నాయక్, రాధాకృష్ణ, చౌదరి తదితరులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి గెలుపు కోసం పోతు సోదరులు నిజామాబాద్ పార్లమెంట్ బరి నుండి విత్ డ్రా



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం పోతు సోదరులు నిజామాబాద్ పార్లమెంట్ బరి నుండి విత్ డ్రా చేసుకున్నారు.సోమవారం రోజున నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థుల ఉపసంహరణ చివరి రోజున మెట్ పల్లి కి చెందిన పోతు నవీన్ సర్కార్, పోతు నాగార్జున్ సోదరులు నామినేషన్ విత్ డ్రా చేసుకోవడం జరిగింది. ఇది కేవలం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ఓటర్లందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పుప్పాల సాహితికి ఆర్డీవో అభినందనలు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి) : రవీంద్ర బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాల్లో మెట్ పల్లి డివిజన్ లో అత్యధిక మార్కులు సాధించిన పుప్పాల సాహితిని ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అభినందించారు.సోమవారం ఆర్డీవో ఛాంబర్లో మెట్ పల్లి మండలం వేంపెట్ గ్రామ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పుప్పాల అంజయ్య ,లావణ్యల కూతురు సాహితి ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించిన సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ అభినందించి సన్మానించారు.అనంతరం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా, మెట్ పల్లి డివిజన్ కార్యవర్గాలు సాహితిని తమ అసోసియేషన్ తరపున మెమొంటో అందజేసీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ఆద్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌ డాల కమలాకర్,రిటైర్డ్ తహశీల్దార్ చిలుక గంగారాం, ఉపాధ్యాయ నేత పి.ఆత్మారామ్,సంజీవ్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ విద్యార్థులను మోసం చేసిన మోడీని గద్దె దించాలి

**కరీంనగర్ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మునిగంటి అనిల్**
**శాతవాహన యూనివర్సిటీలో మొహబ్బత్ కి దుకాణ్ కార్యక్రమం**

కరీంనగర్, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి): కరీంనగర్ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మునిగంటి అనిల్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ ఆవరణలో సోమవారం యూనివర్సిటీ ఇంచార్జి పృథ్వీతో కలిసి మొహబ్బత్ కి దుకాణ్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యువ న్యాయ గ్యారంటీలను యూనివర్సిటీ విధ్యార్డులకు తెలియజేసి, వారితో రిజిస్టర్ చేయించారు. ఈ సందర్భంగా మునిగంటి అనిల్ విద్యార్థులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో కేంద్రంలో పరిపాలన సాగించిన బిజెపి మోడీ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు దులుపుకున్నారని, కనీసం ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి వాటి ద్వారా అయినా ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ బడా బాబులకు దేశాన్ని దోచిపెట్టె ఉద్దేశంతో కేవలం అంబానీ ఆదాన్ని ఇలాంటి కంపెనీలకే అన్ని రాయితీలు కల్పిస్తూ ప్రభుత్వ సంస్థలను వారికి ధారా దత్తం చేసి ప్రైవేట్ రంగాలను కూడా కుదేలు చేశారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు లేక దేశంలో నిరుద్యోగిత రేటు తారస్థాయికి చేరుతుందని పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో నిరుద్యోగులకు ఆకలి కేకలు తప్పవని ఆయన సూచించారు. కాబట్టి చదువుకునే యువత మరియు చదువు పూర్తయి ఉద్యోగ వేటలో ఉన్న విద్యార్థి నిరుద్యోగ మిత్రులు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కంకణం కట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా మోడీ దేశానికి చేసిందేమీ లేదని కేవలం ప్రజల మధ్య మతాల చిచ్చుపెట్టి యువతను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందుతున్నారని ఆయన అన్నారు. యువతలో విద్వేషం నింపి వారిని ఇతర మతాల పైకి ఉసిగొలపడం కాదని బిజెపికి నిజంగా దేశ యువత పట్ల చిత్తశుద్ధి ఉంటే గత కాంగ్రెస్ ప్రభుత్వం లో లాగా ఐఐటీలు ఐఐఎం లు ఎన్ఐటీలు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు లతోపాటు పరిశోధన సంస్థలు తెరవాలని వాటి ద్వారా మాత్రమే యువతకు విద్యా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అంతేకానీ మత విద్వేషాలు రెచ్చగొట్టి యువత భవితను నాశనం చేయకూడదని ఆయన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యువత మరియు నిరుద్యోగులు మద్దతు తెలపాలని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఐదు యువ న్యాయ గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు యువ న్యాయ గ్యారంటీల ప్లకార్డులను విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూనివర్సిటీ అధ్యక్షులు యూసుఫ్, అజయ్, హరీష్, వంశీ, వరుణ్, విక్రమ్, మనోజ్, రంజిత్, తదితర యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.





# మండుటెండలో బిజెపి నాయకుల ఎన్నికల ప్రచారం

**నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని అభ్యర్థన**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్**




మంథని, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి భారత దేశ ప్రజలు ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కలలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సాకారం చేకూరుస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తెలిపారు. ఆదివారం మంథని పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా అవినీతి రహిత పాలన అందిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంపై అన్ని వర్గాల ప్రజల్లో పూర్తి విశ్వాసం నెలకొందని ఆయన గుర్తు చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోనే భారత దేశ విశ్వగురు స్థానానికి చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడిగా బిజెపి బలపరుస్తున్న గోమాస శ్రీనివాస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం భారత దేశ పురోభివృద్ధికి నరేంద్ర మోడీ నాయకత్వం ఎంతో అవసరమని ఆయన ఓటర్లకు వివరించారు. మండుటెండలో సైతం ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులను ప్రజలు ఆదరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, బూత్ కమిటీ అధ్యక్షుడు సామర్ల అశోక్, పార్టీ సీనియర్ నాయకులు బొంకూరి లక్ష్మణ్, మల్లేష్, పార్వతి, విష్ణు, శ్రీకాంత్ తో పాటు మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

**ఎన్నికల బరిలో 28 మంది అభ్యర్థులు**
**స్వతంత్ర అభ్యర్థులే అధికం..**
**ఐదుగురు అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ**

కరీంనగర్, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను ముగిసింది. నలుగురు స్వతంత్ర అభ్యర్థులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, ఎండీ జీషన్, పచ్చిమట్ల రవీందర్, పిడిశెట్టి రాజు, రాజ్యాధికార పార్టీ అభ్యర్థి ఆరెల్లి సుమలత తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ సాగిందని తెలిపారు. మొత్తం 53 మంది అభ్యర్థులు 94 నామినేషన్లను దాఖలు చేశారని చెప్పారు. ఇందులో శుక్రవారం జరిపిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో 20 మంది అభ్యర్థుల వివరాలు, పత్రాలు సరిగా లేకపోవడంతో నామినేషన్లను తిరస్కరించామని పేర్కొన్నారు.


NOTICE FOR WITHDRAWAL OF CANDIDATURES

33 మంది అభ్యర్థుల్లో సోమవారం ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారని తెలిపారు. దీంతో కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు మొత్తం 28 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారని జిల్లా కలెక్టర్ తెలిపారు

# వృద్ధ దంపతులకు చేయూత అందిద్దాం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కొండాపూర్ గ్రామానికి చెందిన ఘఫూర్ షా, ఖాసీమ్ బీ అనే ముస్లిం వృద్ధ దంపతులకు చేయూత అందించాలని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ పిలుపినిచ్చారు. వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి వేములవాడలో యాచకవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆర్ఆర్ వాటర్ ప్లాంట్ వెనుక వైపు గల సందులో చిన్న రేకుల షెడ్డులో కిరాయికి ఉంటున్నారని, వీరికి ఉండడానికి ఇల్లు లేదని, వృద్ధాప్య పెన్షన్ కూడా రావడం లేదని తెలిపారు. శాసనసభ ఎన్నికల సమయంలో ఆది శ్రీనివాస్ ప్రభుత్వం తరపున ఆదుకుంటామని తెలిపరన్నారు. గత మూడు నాలుగు రోజుల నుంచి దాతల సహకారంతో అందించినటువంటి ఆహారాన్ని వృద్ధ దంపతులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఇక నుండి ప్రతీరోజు వారికి ఆహారం అందజేయడం జరుగుతుందని, మన పరిసరాల్లో ఎవరైనా అనాధ వృద్ధులు ఉంటే ట్రస్టుకు సమాచారం అందిస్తే, వారికి కూడా ప్రతీరోజు అన్నం అందజేయడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.

## అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే చట్టపరమైన చర్యలు

**నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులకు మందు విక్రయించరాదు**
**వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి**

వేములవాడ, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాప్ నిర్వహించే వారికి మందు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న బెల్ట్ షాప్ ల పై దాడులు నిర్వహించి, 55 కేసుల్లో 31,2,374 రూపాయల విలువ గల 584 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో 68 కేసుల్లో 255500 రూపాయల విలువ గల 417 లీటర్ల మద్యం సీజ్ చేసి, ఉక్కుపాదం మోపడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లోని ఇండ్లలో, హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైన్స్ యజమానులు కూడా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని డిఎస్పీ హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీగా గడ్డం వంశిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



కాల్వ శ్రీరాంపూర్,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 29 పెద్దపల్లి పార్లమెంటు ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కేజీఎన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనా వీణ సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రావి సదానందం మాజీ సర్పంచులు తుల మనోహర్రావు ఈద సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్బని రాజమల్లు శివ రామకృష్ణ ఆ రెల్లి రమేష్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎండల వేడి తట్టుకునేందుకు ప్రతి రోజూ మజ్జిగ పంపిణీ

**చలివేంద్రాన్ని ప్రారంభించిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్.**



సుల్తానాబాద్ ,29(ప్రజా జ్యోతి) సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రము లో అంబేద్కర్ చౌరస్తాలో సాయంత్రం మజ్జిగ పంపిణీ, చలివెంద్రం ప్రారంభించడం జరిగిందని, ఎండల వేడి పెరిగిన క్రమంలో ప్రయాణికులకు కొంత ఉపశమనం కోసం మజ్జిగ పంపిణీ , చలివేంద్రం ప్రతిరోజు ఉంటుందని సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయన్నారు. అవసరం ఉన్నచోట తాళ్లపల్లిమనోజ్ గౌడ్ తప్పకుండా సహాయం చేస్తానని, విద్య ,వైద్య, క్రీడా పరమైన అవసరాలకు తప్పకుండా ముందు ఉంటానని తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిషాద్ రఫీక్ , తుమ్మ రాజు కుమార్, జూపాక కుమారస్వామి, దున్న పోతుల మధు, దేశెట్టి రమేష్, నాంపల్లి, ఆసరి రమేష్, పొన్నాల ఆంజనేయులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రతను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

**మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది**
**అభివృద్ధి చేయడం చేతకాని దద్దమ్మ బండి సంజయ్**
**నేను కేకే మహేందర్ రెడ్డి ఇద్దరం టిఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేశాం**
**ఇద్దరినీ కెసిఆర్ కుటుంబం నయవంచనకు గురి చేసింది**
**పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**
**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు**
**గంభీరావుపేట మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం**





రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట మండల కేంద్రంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రనని తెలిపారు. నేను కేకే మహేందర్ రెడ్డి ఇద్దరం టిఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేశామని, కేకే మహేందర్ రెడ్డిని, నన్ను కెసిఆర్ కుటుంబ సభ్యులు నయవంచనకు గురి చేసిందన్నారు. అవసరం ఉన్నంతవరకు ఉపయోగించుకొని చివరికి ఇద్దరినీ బలి పశువులను చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తవగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహాలక్ష్మి కింద రూ. 2500 మహిళలకు, వర్షాకాలంలో వరి రైతులకు రూ.500 బోనస్, ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జీఎస్టీ ని 12 శాతానికి తగ్గించి సామాన్యులకు నిత్యవసరాలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఎవరబ్బ సొమ్మని 11 లక్షల కోట్ల ప్రజాధనాన్ని అంబానీ అదానిలకు మోడీ దారదత్తం చేశాదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి పైసా దోచుకున్న వారి కడుపులో నుండి బయటికి కక్కిస్తామన్నారు. నల్ల చట్టాలు తెచ్చి 750 మంది రైతుల ప్రాణాలను తీసిన మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. 20 కోట్ల ఎంపీ డాట్స్ నిధులను మురగబెట్టే బదులు ఇలాంటి మారు మూల ప్రాంతాలను అభివృద్ధి చేయడం చేతకాని దద్దమ్మ బండి సంజయ్ అని మండిపడ్డారు. జోగులాంబ, భద్రాద్రి, రామప్ప ఆలయాలకు బిజెపి ప్రభుత్వం ఒక్కొక్క గుడి అభివృద్ధికి 100 కోట్లు కేటాయించిందని, ఇక్కడ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఒక్క టెంపుల్ అభివృద్ధి పైనా దృష్టి పెట్టలేదని, దేవుడి ఫోటో పెట్టుకొని ఓట్లు అడగడానికి సిగ్గుచేటన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు.

# అభివృద్ధి పనులు కొనసాగాలంటే మళ్ళీ బీజేపీ ప్రభుత్వం రావాలి

**బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్**



మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతూ మరింత అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాలని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం గుంజపడుగు గ్రామం లో ఉపాధి హామీ కూలీలను బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డిలు కలిసి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ, రహదారుల నిర్మాణాలు, గ్రామ పంచాయతీ భవనాలు, మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులే అని, గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే మోడీ ప్రభుత్వం మళ్ళీ రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూట హామీలతో అధికారం లోకి వచ్చింది, 100 రోజులు దాటినా ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. దేశం కోసం, ధర్మం కోసం బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారాలన్నా సముచిత స్థానం దక్కలన్నా బీజేపీ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలన్నారు. ధనవంతుల, కుటుంబ పాలనలకు చరమగీతం పాడి పేద కుటుంబం నుండి వచ్చిన నన్ను పెద్దపల్లి ఎంపిగా గెలిపించాలని కోరారు. బీజేపీ అధికారంలోకి రాకుండా కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన అంతిమ విజయం మనదే అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు కాసిపేట శివాజీ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బండి దేవేందర్, మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ,జిల్లా సీనియర్ నాయకులు చిదురాళ్ల మధుకర్ రెడ్డి, నరమల్ల కృష్ణ, మండల నాయకులు రేపాక శంకర్, ఎల్కా సదానందం, బొసెల్లి మౌనిక, విష్ణువర్ధన్, తిరుపతి ,సదానందం, కొమురయ్య ,శంకర్, మల్లేశ్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాముని మీద రాజకీయం చేస్తే ఓట్లు రావు

**డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ**





జమ్మికుంట,ఏప్రిల్29( ప్రజా జ్యోతి): రాముని మీద రాజకీయం చేస్తే ఓట్లు రావని, ఓట్ల కోసం దేవుని అక్షింతలు ఇంటింటికి పంపించారని, వారి మీద వారికి నమ్మకం లేకనే దేవుళ్లను వాడుకుంటున్నారని బీజేపీ పార్టీని ఉద్దేశిస్తూ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం జరగనున్న జన జాతర సభ ప్రాంగణాన్ని, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న హయాంలో రూ.20 వేల కోట్ల రూపాయలను కొట్టేసాదని, తాళిబొట్టు అమ్ముకున్న అనే వ్యక్తి కి ఆలి విలువ ఏం తెలుస్తుందని బీజేపీ నేతలను ఉద్దేశిస్తూ ఘాటుగా విమర్శలు చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ దర్యాప్తు సంస్థలను దగ్గర పెట్టుకుని ఇతర పార్టీల నాయకులను బెదిరింపు లకు పాల్పడుతూ ఆటాడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్ట్రో బాండ్లను విడుదల చేయటం లేదని, అర్హులు కానీ వ్యక్తులు కూడా ఎన్నికల బాండులను కొన్నారని. దేశంలో దాదాపు 20 కంపెనీలు ఉన్నాయని,బిజెపి అవినీతికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు. నరేంద్ర మోడీ మాట్లాడే తీరును చూస్తుంటే దయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కి చదువు లేదని, పొద్దున లేస్తే దేవుడి పేరు తప్ప ఏమీ చేయదని పేర్కొన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఒక నియంతను బొంద పెట్టారని, రానున్న ఎన్నికలలో కేంద్రంలో కూడా ఇలాగే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు స్థానికుడని, అసెంబ్లీ స్థానాల పునర్విభజన కంటే ముందు 2004 లో చొప్పదండి నియోజకవర్గం నుండి కేసీఆర్ ఇచ్చిన బీఫామ్ పోటీలో నిలిచారని, అదే విధంగా 2009 లో కరీంనగర్ నుండి పోటీ చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ వలసవాది అని, హనుమకొండ నుండి వలస వచ్చాడని, కరీంనగర్ లో పుట్టి పెరిగిన వ్యక్తి వెలిచాల రాజేందర్ రావు అని వివరించారు. విలేకరుల సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి, నాయకులు మొలుగూరి సదయ్య, దేశిని కోటి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక తదితరులు ఉన్నారు.





## ఎగిరేది గులాబీ జెండానే

కథలాపూర్, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీయే గెలుస్తోందని మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి అన్నారు. సోమవారం గంభీర్పూర్ గ్రామంలో ఎంపీపీ రేవతితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలించాలంటూ అభ్యర్తిస్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాలుగు నెలల పరిపాలనలో అన్నీ అబద్ధాల వాగ్దానాలు చేశారని ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధి లేదన్నారు. బండి సంజయ్ అసలు నియోజకవర్గ ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. మీ ఆత్మ గౌరవం కోసం పోరాడే మీ ఇంటి పార్టీ బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలి కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఏ.ఎం. సి చైర్మెన్ నాగేశ్వరావు, మాజీ మండల అధ్యక్షుడు కల్లెడ శంకర్, పోతూ శేఖర్, ఎంపిటిసి గంగం దేవేంద్ర గంగారెడ్డి, కాల్వ సత్యనారాయణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మహిళా చట్టాలపై అవగాహన

**జెండర్ స్పెషలిస్ట్ స్వప్న**



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 29: పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామంలో ఉపాది హామీ కూలీలకు మహిళా చట్టాలపై మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అవగాహన కల్పించారు. బేటీ బచావో, బేటీ పడావో గురించి, మహిళల హక్కులు, చట్టాలపై, అత్యవసర సమయంలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, లేబర్ కార్డు ప్రాధాన్యత, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర రాష్ట్ర పథకాలపై, ప్రమాద భీమా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భోజన్నపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి దివ్య, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ కో-ఇంచార్జి గా బండి మల్లేష్



జమ్మికుంట, ఏప్రిల్29( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ లో అన్ని సీట్ల గెలుపే లక్ష్యం గా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థానాలలో ఇన్చార్జిలను కో ఇన్చార్జి లను ఎంపిక చేశారు. దీనిలో భాగంగానే కరీం నగర్ పార్ల మెంట్ పరిధిలో ప్రచార కో-ఇంచార్జి గా బండి మల్లేష్ ను పార్టీ అధిష్టానం నియమించారు..ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో బండి మల్లేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కి, రాష్ట్ర మంత్రివర్యులు కరీంనగర్ ఇంచార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి, రాష్ట్ర రవాణా అండ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి దళితులను మోసం చేసింది

**కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కే మా మద్దతు**
**మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు**
**రేగుంట సునీల్ మాదిగ**




మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : వర్గీకరణ అమలు చేస్తానని మాయ మాటలు చెప్పి బిజెపి దళితులను మోసం చేసిందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, నియోజకవర్గ ముఖ్య నాయకులు తోకల మల్లేష్ మాదిగ, మంథని కర్ణ కృష్ణ మాదిగలు పేర్కొన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో మాదిగ హక్కుల దండోర నాయకులు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మాదిగలకు వర్గీకరణ చేస్తానని మోసం చేసిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మాదిగలు, మాదిగల ఉపకులాల మద్దతు ఉంటుందన్నారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపు మేరకు మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు ముక్తకంఠంతో పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలో దళితుల అభివృద్ధి జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, ఆయన తాత వెంకటస్వామి దళితుల అభివృద్ధి కోసం చేసిన సేవలను కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వర్గీకరణ చేస్తామని వారు పేర్కొంటున్నారని, 2014 లోనే 100 రోజుల్లో వర్గీకరణ చేసి చూపుతామని మోసం చేశారని ఎద్దేవా చేశారు. 400 సీట్లు పార్లమెంట్ ఎన్నికల్లో సాధిస్తే రిజర్వేషన్లను ఎత్తివేస్తామని బిజెపి నాయకులు పేర్కొనడం ఎంతవరకు సమంజసమన్నారు. వంశీకృష్ణ ఎంపీగా గెలిచాక మాదిగల కోసం మాదిగ భవన్ నిర్మిస్తానని హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరికి సీటు కేటాయించిన వారికి మద్దతు తెలిపి దళిత హక్కులను సాధించుకుంటామని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దళితులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. నేటి నుండి ఇంటింటికి ప్రచారం ప్రారంభం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వద్లూరి శ్రీనివాస్ మాదిగ, జిల్లా కన్వీనర్ కండె కుమారస్వామి, నాయకులు కాసిపేట సాంబయ్య, రోడ్డ లింగయ్య, గాడెపు బానేష్, రోడ్డ రాజేశ్వరరావు, జాడి జంపన్న, రేగుంట లింగయ్య, కాసిపేట ప్రశాంత్, గాడెపు మనోజ్ లు పాల్గొన్నారు.

# భారీ కాన్వాయ్‌తో పాడి కౌశిక్ రెడ్డి ప్రచారం

**అడుగడుగునా జననీరాజనం..**
**రోడ్ షో తో బీఆర్ఎస్ లో ఫుల్ జోష్**
**బత్తివానిపల్లి ఆలయంలో**
**బోయినపల్లి ప్రత్యేక పూజలు**



జమ్మికుంట,ఏప్రిల్29( ప్రజా జ్యోతి): పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో రోడ్ షో లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వీణ వంక నుంచి భారీ కాన్వయతో బయలుదేరారు. సుమారు 500 వాహనాలతో రోడ్ షో కార్య క్రమానికి బయలుదేరారు. కిలోమీటర్ల పొడవునా కాన్వాయ్ తో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెళుతుండడంతో హుజురాబాద్ లోని బీఆర్ఎస్ నాయకుల్లో కొత్త జోష్ వచ్చింది. రోడ్ షో సందర్భంగా వీణవంక నుంచి బయలుదేరిన కౌశిక్ రెడ్డికి అడుగున ప్రజలు నీరాజనం పట్టారు.రోడ్ షో జరిగే శనిగరం చేరుకోగానే ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి కౌశిక్ రెడ్డి తో పార్లమెంటు బి ఆర్ ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పై పూల వర్షం కురిపించారు. రోడ్ షో లో భాగంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరై బీఆర్ఎస్ కు మద్దతు తెలపడంతో ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఎప్పుడు పోటీ చేసిన ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కమలాపూర్ మండలంలోని బత్తివానిపల్లి గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలుపెడతారు.. గతంలో హనుమకొండ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పుడు కూడా ఇదే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలుపెట్టేవారని దానిలో భాగంగానే సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి బిఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఎంపీగా ఉన్నటువంటి కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజలకు అందుబాటులో ఉన్నానని బోయినపల్లి తెలిపారు.

# కోటి 15 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 6 లక్షలకు పైగా విడుదల


**పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి**
**ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ -29: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 15 లక్షల 91 వేల 792 రూపాయలను జప్తు చేసి, వీటిలో కోటి 6 లక్షల 85 వేల 42 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 14 లక్షల 33 వేల 550 రూపాయలు సీజ్ చేయగా ఆధారాలను పరిశీలించి 5 లక్షల 83 వేల 800 రూపాయలను విడుదల చేశామని, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 10 లక్షల 5 వేల 500 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని అన్నారు. ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 66 వేల 710 రూపాయలు నగదు, 28 వేల 600 రూపాయల విలువ గల 80 చీరలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు పరిశీలించి 25 లక్షల 9 వేల 710 రూపాయలు, 80 చీరలను విడుదల చేశామని తెలిపారు. చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 40 లక్షల 96 వేల 772 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 58 వేల 230 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలు పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 15 లక్షల 91 వేల 792 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 6 లక్షల 85 వేల 42 రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 9 లక్షల 6 వేల 754 రూపాయలు విడుదల చేయలేదని ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కవులు, రచయితలపై మతోన్మాద ఏబీవీపీ గుండాల దాడి

**ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి**
**తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం**



జమ్మికుంట, ఏప్రిల్29( ప్రజా జ్యోతి): హనుమకొండ కాకతీయ విశ్వవిద్యాలయం లో ఆదివారం లౌకిక విలువలు-సాహిత్యం అనే అంశం మీద సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సెక్యులరిజం పరిరక్షణపై జరిగిన సదస్సును అడ్డుకోవడమే కాకుండా కేంద్ర సాహిత్య యువ పురస్కార అవార్డు గ్రహీత ప్రముఖ వాగ్గేయకారుడు డాక్టర్ పసునూరి రవీందర్ మీద, నరేష్ కుమార్ సూఫీ మీద ఏబీవీపీ గుండాలు దాడి చేయడం ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి తరపున రామంచ భారత్ ఖండించారు.. ఆదివారం సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో సభ జరుగుతుండగా సమావేశ మందిరం లోకి చొరబడి మీకు పర్మిషన్ ఎవరిచ్చారు అంటూ బ్యానర్ చించి వేయడాన్ని ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి తరపున తీవ్రంగా ఖండించారు..కవులు రచయితల సంఘాలు ప్రజా సంఘాలు ఒక ఐక్య కార్యాచరణగా ఏర్పడి ఉద్యమించకపోతే ఇలాంటి మతోన్మాద మూక దాడులు జరుగుతూనే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## మే ఒకటి నుంచి 31 వరకు గ్రామాలలో సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంప్ నిర్వహణ

**డి.వై.ఎస్. ఓ. సురేష్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ - 29:స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో గ్రామాలలో సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంప్ లను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడశాఖ అధికారి ఏ.సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మే 1 నుండి మే 31 వరకు ఉదయం, సాయంత్రం నెల రోజుల పాటు డి.రమేష్ కోచ్ సమక్షంలో రేగడి మద్దికుంట లో టెన్నికాయిట్, వి.సురేందర్ ఆధ్వర్యంలో రాఘవపూర్ లో హ్యాండ్ బాల్, ఏ.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వెన్నంపల్లిలో బాక్సింగ్, ఎం రాజు ఆధ్వర్యంలో అప్పన్నపేటలో వాలీబాల్, బి సతీష్ ఆధ్వర్యంలో జూలపల్లిలో వాలీబాల్, డి.రాజు ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్ లో ఖో ఖో, టి.కుమార్ ఆధ్వర్యంలో బొంపల్లిలో వాలీబాల్ , జె శ్రీవిష్ణు ఆధ్వర్యంలో కనగర్తి లో అథ్లెటిక్స్ , ఎం.కొమురయ్య ఆధ్వర్యంలో నందిమేడారంలో వాలీబాల్, ఎండి అస్లాం కోచ్ ఆధ్వర్యంలో గర్రెపల్లిలో వాలీబాల్ క్రీడలలో శిక్షణ అందించనున్నట్లు ఏ. సురేష్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హుజురాబాద్ మండలం దమ్మక్కపే ట గ్రామానికి చెందిన బొరగాల సమ్మయ్య (సారయ్య) తన కార్య కర్తలతో సోమవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భం గా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బొరగాల సమ్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలో చేరడానికి సహకరించిన 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు KR బిక్షపతి కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియ జేశారు. పార్టీలో చేరిన వారు కొమురయ్య, రాజకుమార్, సారయ్య, నర్సయ్య, రాజయ్య స్వామి సతీష్ మల్లేష్ చేరాలు సమ్మయ్య దేవయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

మల్లాపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : మల్లాపూర్ మండలంలో గల సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఓబులాపూర్, మొగిలిపేట రాఘవపేట గ్రామాలలో నిర్వహిస్తున్న కేంద్రాలను సోమవారం జగిత్యాల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (మార్కెటింగ్) జె. మల్లేశం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధిచేసిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి ఏ గ్రేడ్ రకానికి 2203/-రూ. లు, కామన్ గ్రేడ్ రకానికి 2183/- రూ. ల కనీస మద్దతుధర పొందాలన్నారు. వరుసక్రమం ప్రకారం ధాన్యాన్ని తూకంవేసి మిల్లులకుతరలించాలన్నారు. రైతులతో కూడా మాట్లాడడం జరిగిందన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన వసతులను, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎం దేవరాజ్, వివో ఏ లు లావణ్య, రమ్య ఆయా గ్రామాల కొనుగోలు కమిటీ నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి జనజాతర బహిరంగ సభకి ఏర్పాట్లు సిద్ధం

**ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి రానున్న రేవంత్ రెడ్డి**
**దగ్గరుండి ఏర్పాట్లని పరిశీలిస్తున్న నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్**
**పోలీసు భారీ బందోబస్తు**





జమ్మికుంట,ఏప్రిల్29( ప్రజా జ్యోతి): లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు హుజురాబాద్ నియోజకవర్గంలో ని జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జనజాతర బహిరంగ సభకు రానున్నారు..కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తరపున ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలో జనజాతరకు 7 అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రజలు ముఖ్యంగా హుజురాబాద్, హుస్నాబాద్, మనకొండూర్ నియోజకర్గాల నుండి జనాన్ని భారీఎత్తున తరలించేందుకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు..జనజాతరకు దాదాపు 50 వేల నుండి 80వేల మందిని తరలించి సభను విజయవంతం చేసేందుకు సంకల్పించారు. సభకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు.

**పటిష్ట బందోబస్తు..**

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి జనజాతర బహిరంగ సభకు రానుండటంతో కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో సుమారు పోలీస్ శాఖ 600 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పకడ్బందీగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది.బహిరంగ సభలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

**హాజరయ్యే ప్రజలకు కి భారీ ఏర్పాట్లు**

జన జాతర సభకి హాజరయ్యే ప్రజలకి ఎండ,వాడదెబ్బ తగలకుండా భారీ టెంట్,కులర్స్,వాటర్ స్పీన్క్లర్స్,మజ్జిక ప్యాకెట్స్,తాగునీరు ఏర్పాటు చేశారు.

# రెండో విడత దళిత బంధు నిధుల మంజూరుపై ముఖ్యమంత్రి స్పందించాలి

**దళితరత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్**

జమ్మికుంట, ఏప్రిల్29(ప్రజా జ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మంగళవారం జమ్మికుంట లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రచారానికి వస్తున్నటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజురాబాద్ నియోజక వర్గం లోని సుమారు 3 వేల మంది దళిత బంధు లబ్ధిదారుల రెండవ విడత నిధుల మంజూరు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వాలని దళితరత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ డిమాండ్ చేశారు.. సోమవారం ఏర్పడి చేసిన విలేకరుల సమావేశంలో అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం దళిత కుటుంబాలకు ఇచ్చిన దళిత బంధు 10 లక్షలకు గాను 5 లక్షల రూపాయలు, సుమారు 2000 మంది లబ్ధిదారులకు లక్ష రెండు లక్షల చొప్పున మిగిలి ఉన్న డబ్బులు విడుదల చేయవలసి ఉండగా శాసనసభ ఎన్నికల ముందు తమ అకౌంట్లను ఫ్రీజ్ చేయగా అట్టి డబ్బులను నూతన ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడిచిన నేటి వరకు విడుదల చేయక పోవడం దళితుల పై చిన్న చూపెనని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులను ధనవంతుడు చేయడానికి కోసం, ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్



హుజురాబాద్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా నియోజకవర్గంలోని దళితులంతా ఆర్థిక అభివృద్ధి చెందారని గుర్తు చేశారు.దళిత బంధు లబ్ధిదారులు సుమారు 5000 మందికి పార్లమెంట్ ఎన్నికల తర్వాత విడుదల చేస్తామని సభలో ప్రకటించాలని లేనియెడల లబ్ధిదారులందరిని ఏకం చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**గుండారం, కమాన్ పూర్, నాగేపల్లి, లద్నాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ - 29: ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ కమాన్ పూర్ మండల కేంద్రం, గుండారం, రామగిరి మండలంలోని నాగేపల్లి, లద్నాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకే ఉంటుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీఓ గంగయ్య

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 29: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య సోమవారం రోజున సందర్శించారు వసతుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఓటర్లకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు ఈ



కార్యక్రమంలో తహసిల్దార్ జా హెద్ పాషా ఎంపీ ఓ గోవర్ధన్ ఆర్ ఐ ఉదయశ్రీ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగ బీఫారం ఇచ్చిన నీ అయ్యనడుగు



**రాజేందర్ రావు ఎవరో చెప్తాడు**
**అమెరికాలో బాత్రూం కడిగిన నీకేం తెలుసు**
**నా కుటుంబం గురించి**
**కేటీఆర్ ఒక థర్డ్ గ్రేడ్ పర్సన్**
**బీఆర్ఎస్ నేతలు అంతా వలస పక్షులు**
**నా తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తా**
**కరీంనగర్ ప్రజలంతా నా కుటుంబ సభ్యులు**
**ఒకసారి ఆశీర్వదించి పార్లమెంటుకు పంపండి**
**పార్లమెంట్ ప్రజానీకానికి వెలిచాల అభ్యర్థన**
**నగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం**

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావ్ ఎన్నికల ప్రచారంలో బాగంగా కరీంనగర్ పట్టణంలోని మంచిర్యాల రోడ్డు చౌరస్తా,భగత్ నగర్ చౌరస్తా,కాశ్మీర్ గడ్డ చౌరస్తా,రైతు బజార్ ప్రాంతాల్లో రోడ్డుషో నిర్వహించారు.ఈసందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ...థర్డ్ గ్రేడ్, దొంగ కల్వకుంట్ల తారక రామారావు మీడియా ముఖంగా వెలిచాల రాజేందర్ రావు ఎవరు అని అడుగుతున్నాడు అంట.. నాతో ఖర్చు పెట్టించి,అవసరం ఉన్నంత వరకు నన్ను వెంట తిప్పుకొని, ఎన్నికల్లో పోటీ చేయమని అభ్యర్థించి,చివరకు దొంగ బీఫారం ఇచ్చిన నీ అయ్య కెసిఆర్ ని అడిగితే నేనెవరో చెబుతాడని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.కరీంనగర్ గడ్డమీద పుట్టి, ఇక్కడే చదివి,ఇక్కడ జనాల మధ్య పెరిగిన నా గురించి అమెరికాలో బాత్రూంలు కడిగిన కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని,కరీంనగర్ లో కాల్ మోపితే స్థానిక ప్రజలు కేటీఆర్ కు బడిత పూజతో స్వాగతం పలుకుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను చిన్నతనం నుండి జగపతిరావు తనయుడుగా ఇక్కడ ప్రజలకు సుపరిచితుడునని,తన తండ్రి కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఇక్కడ ప్రజలతో తనకు సత్సం బంధాలు ఉన్నాయన్నారు.తన తండ్రి ఆశయ సాధన కోసం కృషి చేసేందుకే ఎంపీగా పోటీ చేస్తున్నానని, జగపతిరావు తనయుడుగా నీ ముందుకు వచ్చిన తనను హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి కరీంనగర్ ప్రకటిస్తున్న తనకు స్థానికుల నుండి వచ్చే ఆదరణ అమోఘమని, జీవితాంతం మీ ప్రేమను మర్చిపోనని,తన చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు కరీంనగర్ ప్రజల సేవకుడిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. 35 ఏళ్ల క్రితం తన తండ్రి జగపతిరావు కట్టిన ట్యాంకుల నుండే నేటికీ కరీంనగర్ ప్రజల దాహార్తి తీరుతుందని గుర్తు చేశారు. కరీంనగర్ అభివృద్ధి పథంలో ఉంది కాబట్టే స్మార్ట్ సిటీ శాంక్షన్ అయిందని, దాన్ని తెచ్చింది నేనేనంటూ బోయినపల్లి వినోద్ సంకలు గుద్దుకుంటున్నారని విమర్శించారు. స్మార్ట్ సిటీ పేరుతో కేంద్ర నుంచి వచ్చిన నిధుల్లో బండి సంజయ్, వినోద్ లు 30 శాతం వాటాను దొబ్బి తిన్నారని ఆరోపించారు. దేవుడు బొమ్మ పెట్టుకుని ఓట్లు అడిగే బండి సంజయ్ తానే శ్రీరామున్ని అనే భ్రమలో ఉన్నారని, కానీ సంజయ్ కి బుద్ధి, సిగ్గు, చదువు, సంస్కారం ఏ ఒక్కటి లేవని ఎద్దేవా చేశారు. కాశ్మీర్ గడ్డ మార్కెట్లో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తన తండ్రి జగపతిరావు రెండు రోజులకొకసారి మార్కెట్కు వచ్చేవాడిని, వృద్ధుల వద్ద నుండి ఉన్న కూరగాయలు మొత్తం కొనుగోలు చేసి, ఇంటికి తీసుకొచ్చి వంట చేసి మళ్లీ వారికే భోజనం పంపించేవారని గుర్తు చేశారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్లోని షెడ్యూల్ కూల్చి మిమ్మల్ని రోడ్డుకీడచ్చిందని, కానీ ఏ మొఖం పెట్టుకొని బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ మిమ్మల్ని ఓట్లు అడుగుతున్నాడో గ్రహించాలని కోరాడు. ఇక 25 కోట్ల ఎంపీల్యాడ్స్ నిధులలో కేవలం 5 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన దద్దమ్మ బండి సంజయ్ అందులోంచి ఒక 15 కోట్లు మార్కెట్ భవన నిర్మాణానికి ఉపయోగించాల్సిందని, కనీసం ఆ సంస్కారం కూడా లేని చవట అని ఎద్దేవా చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు కమిషన్ల డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని వినోద్ కుమార్ ప్రయత్నించారని, ఇక 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా తన భార్య పుస్తెలు అమ్మి నామినేషన్ వేశానని ప్రకటించిన బండి సంజయ్ నేడు వందల కోట్లు ఎలా ఖర్చు పెడుతున్నాడని ఈ ఇద్దరి అవినీతిపరులను ఇంటికి పంపించే బాధ్యత ప్రజలపై ఉందని కోరారు. తన కుటుంబం మొదటినుంచి ఆర్థికంగా బలమైందని, ఎలాంటి చిన్న మచ్చ కూడా లేని తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. తాను ఎంపీగా గెలిచిన నెలలోపే పనులు ప్రారంభించి మూడు నెలల్లో మార్కెట్ భవనాన్ని పూర్తి చేసి రైతులకు కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు.





## కార్యదర్శి భారతి మరణం బాధాకరం

మల్లాపూర్, ఏప్రిల్29,(ప్రజాజ్యోతి) : మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో గతంలో కార్యదర్శిగా విధులు నిర్వహించిన భారతి సోమవారం గుండెపోటుతో మరణించారు. కాగా అకాల మరణానికి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. తమతో పాటు విధులు నిర్వహించి గుండెపోటుతో భారతి మరణించడంతో పలువురు కార్యదర్శులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంపీడీవో రాజేందర్ రెడ్డి,ఏపీవో సతీష్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రేగుంటలో తండ్రిపై దాడి చేసిన కొడుకు

మల్లాపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో సోమవారం తండ్రి పై కొడుకు దాడి చేయడం పలువురిని ఆందోళన గురిచేసింది. గత రెండు మూడు సంవత్సరాల నుండి ఆస్తి పంపకాల విషయంలో ఇరువురి మధ్య తగాదాలు జరుగుతున్న నేపథ్యంలో తండ్రి పై కొడుకు దాడి చేశాడు. తండ్రి రాజిరెడ్డి పై గడ్డపార తో పెద్ద కొడుకు శేఖర్ దాడి చేశాడు..ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన తండ్రి ని స్థానికులు జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. రాజారెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. విచారణ జరిపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నట్లు సమాచారం.



## క్షయ నిర్ధారణ శిబిరం నిర్వహణ



మల్లాపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో సోమవారం క్షయ నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరిగింది ,డాక్టర్ వాహిణి టీబీ సూపర్వైజర్ ఆంజనేయులు మాట్లాడుతూ , రెండు వారాలకు మించిన కపం తో కూడిన దగ్గు, జరం, బరువు తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం, రాత్రి పడుకునే సమయం లో చెమటలు పట్టడం ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే తెమడ పరీక్ష చేపించుకోవాలన్నారు. ఒకవేళ రోగ నిర్దరణ జరిగినట్టు అయితే సకాలంలో మందులు వాడాలన్నారు. 6నెలల వరకు మందులు వాడాలని వివరించడం జరిగింది. దీనికిగాను పూర్తిగా ఉచిత మందులతో పాటు నెలకి 500రూపాయలు కూడా ప్రభుత్వం నుండి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో క్షయ అనుమానిత లక్షణాలు ఉన్న వారి నుండి 30 తెమడ నమూనాలను సేకరించి కోరుట్ల ఆస్పత్రిలోని ట్రూ నాట్ మిషన్ కి పంపించడం జరిగింది.ఈకార్యక్రమంలో మల్లాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాహిని, సి హెచ్ ఓ-రామ్ మోహన్ హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, టీబి సూపర్వైజర్ ఆంజనేయులు, ఎస్ టి ఎల్ ఎస్-రియాజ్ ఎల్ టి ఉమాదేవి, ఏఎన్ఎంలు ఆశ సిబ్బందిలు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీజీవన్ రెడ్డిని
## భారీ మెజారిటీతో గెలిపించి ప్రజలు కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటాలి



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటాలని మాజీ ఎంపీ మధుయాష్కీ పేర్కొన్నారు సోమవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తున్నారని జోష్యం చెప్పారు.అలాగే ఎంపీ అరవింద్ అహంకారానికి గత ఎంపీ కవితకు గత ఎన్నికల్లో నిజామాబాద్ ప్రజలు బుద్ధిచెప్పారన్నారు.బీజేపీ అరవిందుకు నిజామాబాద్ ప్రజలు గుణపాఠం చెబుతారని ఒకటో తారీకు రోజున కోరుట్లలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉందని దానిని ప్రజలు అత్యధిక మంది పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు ,పట్టణ అధ్యక్షులు జట్టిలింగం మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ,డాక్టర్ జీవన్ వెంకట్, కొమిరెడ్డి లింగారెడ్డి, రాజేశ్వర్గౌడ్, ఆకుల లింగారెడ్డి, న్యాయవాది చర్లపల్లి ఆనంద్ గౌడ్ , మర్రి సహదేవ్ , యమ రాజయ్య,రాజేష్ ,షేక్ మమ్మద్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా నూతన బాడీ కార్యవర్గం ఎంపిక



సుల్తానాబాద్ ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి) 202-26 రెండేళ్ల కాలపరిమితికి పెద్దపల్లి జిల్లా ట్రస్మా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సుల్తానాబాద్ నరసయ్య పల్లె ఫోటో ఫామ్ లో జరిగిన జనరల్ బాడీ సమావేశం అనంతరం నూతనబడిని ఏకగ్రీవంగా ఎన్నుకొని ఎన్నికల నిర్వహణ అధికారి సంజీవ రెడ్డి, లక్ష్మారెడ్డి ప్రకటించారు. జిల్లా అధ్యక్షునిగా ఏ.కేశవరెడ్డి , ప్రధాన కార్యదర్శిగా ఏ.బుచ్చిరెడ్డి కోశాధికారిగా ఓదేలు యాదవ్ ఉపాధ్యక్షులుగా మాటేటి సంజీవ్ కుమార్ (సుల్తానాబాద్), భాస్కర్(పెద్దపల్లి), ఆర్. అశోక్ (ముత్తారం) సంయుక్తక కార్యదర్శిలు ఏ. కుమార్ (జూలపల్లి), ప్రచార కార్యదర్శులుగా చదువు వెంకటే రెడ్డి, అయ్యాజ్, కార్యవర్గ సభ్యులుగా రోహిత్, సతీష్, సురేందర్ రాష్ట్ర ప్రతినిధులుగా అల్లంకి శ్రీనివాస్, మల్లోజుల విజయనంద్, శ్రీనివాస్ రెడ్డి, జే ఉమా మహేశ్వర్ తదితరులను ఎన్నుకున్నారు. కాగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాధ్యులు యాదగిరి శేఖర్ రావు, ఆర్ వి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# TRINITY, the Exemplary of success in IIT (Mains) Results

42 YEARS OF EXCELLENCE TRINITY COLLEGES

## IIT-JEE (MAINS) 2024 RANKS

48 AIR J. Hanikar

485 AIR D. Ganesh Rao

532 AIR M. Chitranjali

789 AIR A. Raghupathi

910 AIR L. Jaswanth

1397 AIR CH. Shiva

1473 AIR S. Sumanth

1626 AIR B. Varshitha Rani

2279 AIR R. Nikhil

2464 AIR M. Dhanunjay

3113 AIR Ch. Ashis Nayak

3289 AIR A. Gangadar

4563 AIR P. Sreeja

4633 AIR J. Keerthi

4836 AIR D. Devendar

4883 AIR L. Chendrapathi

5210 AIR M. Himabindhu

5310 AIR B. Aashrith Goud

5685 AIR B. Sandeep

5964 AIR Vamshi Krishna Nayak

6262 AIR V. Shreeteja

6732 AIR K. Akhil

7125 AIR G. Charithardh

CONTACT IMMEDIATELY FOR IIT-JEE (ADVANCED) CLASSES

CAREER POINT

KOTA-RAJASTHAN

CAREER POINT

IIT-JEE (MAINS)

• JEE (ADVANCED) • NEET

Beside Life Line Hospital,
Opp. Court Road, Karimnagar.

7330269999

In Association with

TAMASOMA JYOTIRGAMAYA

TRINITY

IIT-JEE ACADEMY

KARIMNAGAR, 83860 59999